జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 14 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5



## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు
# అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా అధికారులకు నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...



- ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 4 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు
- ఖమ్మం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

## రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా
# విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు

మిగతా 2 లో...

## ఖమ్మం నగరాన్ని...
# ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ తో నగరంలో మార్పు స్పష్టంగా కనిపించాలి
- నగర వ్యాప్తంగా రోడ్లు, పార్కులు, సెంటర్లు పూర్తిగా శుభ్రం చేయాలి
- తెల్లవారుజామున నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నగరాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవలతో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి నగరంలో పర్యటించి, ప్రధాన రహదారులు,పార్కులు, మయూరి సెంటర్,

మిగతా 2 లో...

## పేదింటి బిడ్డకు డాక్టర్ సీటు...
# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



**తిరుమలాయపాలెం ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామం చుంచు వీరబాబు మాధవి దంపతుల కుమార్తె చుంచు భావన కాలోజి నారాయణరావు యూనివర్సిటీ నిర్వహించిన కౌన్సిలింగ్లో ప్రతిష్టాత్మక సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో 468 మార్కులతో మెడికల్ సీటు పొందింది. ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న వీరబాబు బంధువులు స్నేహితులు దగ్గర అప్పులు చేసి అడ్మిషన్ కావలసిన డబ్బులు చెల్లించి సీటు పొందారు. చిన్నతనం నుండి ఇంటర్మీడియట్ వరకు జవహర్ నవోదయ విద్యాలయం పాలేరు లో చదివిన భావన చిన్ననాటి నుండి చదువుల్లో చురుకుగా ఉండేది ఈ క్రమంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో డాక్టర్ కల నెరవేర్చుకోవడానికి ఈ సంవత్సరం కష్టపడి మొదటి కౌన్సిలింగ్ లోనే సీట్ పొందింది. కానీ కళాశాల మరియు హాస్టల్ ఖర్చులు భరించడానికి ఆర్థికంగా ఎటువంటి సహాయం, పరిస్థితులు లేనందున తన డాక్టర్ కల నెరవేర్చుకోవడానికి విద్యావంతులు పెద్దలు నుండి ఆర్థిక సహాయం, కోరుతుంది. ఈ సందర్భంగా భావన ను గ్రామస్తులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలి





(మొదటి పేజీ తరువాయి...)

వైరారోడ్, ప్రభుత్వ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ సెంటర్ లలో పరిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. చెత్త సేకరించే కార్మికులు, జవాలతో కలెక్టర్ ముచ్చటించారు. సైడ్ డ్రెయిన్లు శుభ్రపర్చాలని, రోడ్డు లో పేరుకపోయిన మట్టి ఎత్తి వేయాలని, డివైడర్స్ లోని మొక్కలను కాపాడాలని, పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేయాలని సూచించారు.పర్యటనలో బైపాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీశ్రీ రోడ్ లలో మరమత్తులు చేసిన గుంతల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో పది రోజులపాటు ప్రత్యేక ప్రణాళికతో పారిశుద్ధ్య డ్రైవ్ ను చేపట్టామన్నారు. నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపట్టామన్నారు. చెత్తను శుభ్రం చేసి, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రత్యేక డ్రైవ్ రోజువారీ పారిశుధ్య పనులకు దోహదంగా ఉంటుందని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు.ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,సూపర్వైజర్, జవాన్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా అధికారులకు సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలో ఇటీవల కాలంలో హర్ట్ ఎటాక్ వల్ల చాలా మంది మరణిస్తున్నారని, హర్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం వల్ల మనిషి ప్రాణాలు కాపాడేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.సిపిఆర్ చేసేందుకు వైద్య రంగంలో ఎటువంటి అనుభవం అవసరం లేదని, సాధారణ మనుషులు కూడా సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గోల్డెన్ అవర్ లో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడ గలుగుతామని అన్నారు.మనిషి ఎప్పుడైనా స్పృహ కోల్పోతే వెంటనే సిపిఆర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సిపిఆర్ ఒక లైఫ్ స్కిల్ అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, డిప్యూటీ డిఎం. అండ్ హెచ్ఓ చందూ నాయక్, ప్రోగ్రాం అధికారి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా

# విద్యార్థులను సిద్దం చేసేలా ఏటిసి ఏర్పాటు





(మొదటి పేజీ తరువాయి...)

అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు.నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు.యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనేలక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు.రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు.ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం,కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు.నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల కన్నా మెరుగైన నైపుణ్య కోర్సులు ఏటిసిలో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్ ను నేడు ప్రారంభం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తు పరిశ్రమల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఏ.టి.సి. కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో ఫాక్స్ కాన్ ఇయిర్ పాడ్స్ ఉత్పత్తి పరిశ్రమ ఉందని, మన ఏ.టీ.సి. లో రోబోటిక్స్ పూర్తిచేసే విద్యార్థులకు అటువంటి పరిశ్రమలో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహిస్తుందని, దాని నిర్వహణ, మరమ్మత్తుల కొరకు ప్రత్యేక కోర్స్ అందిస్తున్నామని తెలిపారు.ఏటీసి లో అందించే కోర్సులలో విద్యార్థులు నిష్ణాతులుగా తయారు కావాలని, మన దగ్గర సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు రావని నిజంగా నైపుణ్యం ఉన్నప్పుడు ఉపాధి అవకాశాలు అందుతాయని, దీనిని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తు పెట్టుకోవాలని అన్నారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థ కూడా సేవారంగం ప్రాధాన్యత నుంచి ఉత్పత్తి రంగం వైపు ప్రయాణం కొనసాగిస్తుందని కలెక్టర్ తెలిపారు.ప్రపంచానికి ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం ఆవిర్భిస్తుందని, ఎప్పటికప్పుడు లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మనం తయారు కావాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ దేశంలో స్కిల్ గ్యాప్ బాగా ఉందని,విద్యార్థులు చేసే కోర్సులకు,బయట పరిశ్రమల అవసరాలకు చాలా తేడాలు ఉన్నాయని గమనించిన ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఏటీసీ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి మన రాష్ట్రంలో పెరుగుతుందని, ఈ రంగం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఏటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బంగాళాఖాతంలో

## మరో ఉపరితల ఆవర్తనం

- ఆందోళనలో రైతులు



**వేంసూరు: అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావం వల్ల ఈరోజు మండలంలో వర్షాలు కురిశాయి. ఏపీలో పలు జిల్లాల్లో దంచికొట్టాయి. మండల పరిది ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చేరువలో ఉండటం వలన వేంసూరు మండలంలో కూడా తుపాన్ ప్రభావం ఉంది. దీనితో రైతులు చాలా ఆందోళన లో ఉన్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల దాదాపు పంట చేతికి వచ్చింది ఈ తుపాన్ ప్రభావం ఎక్కువ ఉంటే పంటలు పాడైపోయే ప్రమాదం ఉందని రైతులు నిరాశ లో ఉన్నారు భరణిపాడు. కందుకూరు. దుద్దెపూడి. వెంకటాపురం గ్రామాలు. ఏపీ సరిహద్దులో ఉన్నాయి కాబట్టి మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉంది

## యువకుల మధ్య ఘర్షణ

- .తీవ్రంగా గాయపడిన యువకుడిని కాపాడిన టాస్క్ ఫోర్స్ ఆర్ ఎస్ ఐ సతీష్
- . పోలీసులను అభినందించిన భారతీయ జనతా పార్టీ జయ శంకర్ భూపాలపల్లి ఇన్చార్జి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా పరిధిలో మమత హాస్పిటల్ సెంటర్ నందు ఇద్దరు వ్యక్తులు మారణాయుధాలతో పరస్పరం దాడి చేసుకుంటూ ఉండగా సమాచారాన్ని అందుకున్న టాస్క్ ఫోర్స్ ఆర్ ఎస్ ఐ సతీష్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఇద్దరిని విడదీసి తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆస్పత్రికి తరలించి ప్రాణాపాయం నుండి కాపాడారు. గంటల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకు రావడమే కాకుండా యువకుడిని కాపాడిన ఆర్ ఎస్ ఐ సతీష్ ని ఖమ్మం కమిషనర్ సునీల్ దత్ అభినందించారు ఈ సందర్భంగా ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అసాంఘిక శక్తులకు తావు లేకుండా నిత్యం ప్రజల సంక్షేమమే ఎజెండాగా అనునిత్యం పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేసి అరాచక శక్తులపై ఉక్కు పాదం మోపడానికి వారిని అణగదొక్కడానికి పోలీస్ బృందాలు ఎల్లవేళలా సామాన్యులకు అందుబాటులో ఉంటాయని పని చేస్తాయని తెలిపారు. ప్రాణాలకు తెగించి ప్రాణ నష్టం జరగకుండా చూసిన పోలీసు సిబ్బందికి భారతీయ జనతాపార్టీ జయ శంకర్ భూపాలపల్లి ఇన్చార్జి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు

## మానవత్వానికి ప్రతిరూపం డాక్టర్ అవినాష్

- రక్త దానం చేసి ప్రాణాలను కాపాడిన ప్రభుత్వ వైద్యులు అవినాష్.



**సత్తుపల్లి అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):**మానవత్వానికి ప్రతి రూపం వైద్యులు అని నిరూపించుకున్న గంగారం పీ హెచ్ సి వైద్యులు అవినాష్ అని నిరూపించుకున్నారు. మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి గంగారం హాస్పిటల్ కి వైద్యం నిమిత్తం వచ్చినారు. అతనికి ప్లేట్ లైట్స్ తక్కువగా ఉండటంతో, అవినాష్ ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాంబాబు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నాడు. పేషంట్ పరిస్థితి ఎలా ఉంది అని గమనించేందుకు ఆయన అక్కడికి వెళ్ళినారు.ప్లేట్లెట్స్ ఎక్కించాలని వైద్యులు సలహా ఇవ్వటంతో సత్తుపల్లి నుండి ఇద్దరు వ్యక్తులు వెళ్లినా,బ్లడ్ మ్యాచ్ ఆవకపోవడంతో పేషెంట్ పరిస్థితి విషమంగా ఉంది. గమనించిన డాక్టర్ అవినాష్ స్వయంగా ఆయన రక్త దానం చేసి ప్రాణాలను కాపాడినారు. ఒక డాక్టర్ గా వైద్యులు నిర్వహించడమే కాక, రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటంతో పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రక్తదానం చేయటం వలన ప్రాణాలను కాపాడవచ్చు అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, కొంతమందికి లేనిపోని అపోహలు ఉన్నాయని, రక్తదానం చేయటం వలన మన రక్తం ఇంకా పెరుగుతుందని, ఆపదలో ఉన్న వారందరికీ కచ్చితంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని తెలియజేశారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈవిఎం గోడౌన్ సీల్ ను ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు ఉన్న గది సీల్ కలెక్టర్ పరిశీలించారు.ఫైర్ అలారం సరిచూసుకోవాలని, అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ.రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నిబంధనల ప్రకారం విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఒక్కరూ రోజుకు 2 సార్లు బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలి
- ఇందిరా మహిళా డెయిరీ పని తీరుపై సమగ్ర రిపోర్టు
- పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి
- ఇందిరా మహిళా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక కలెక్టరేట్లో పని చేసే వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ విధులను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఇందిరా డెయిరీ, జాతీయ రహదారులు, ఉద్యోగుల అటెండెన్స్ వంటి అంశాలపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.సాయంత్రం హాజరు వేయకుండా వెళ్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తెలిపారు90 శాతం తగ్గకుండా ప్రతి డిపార్ట్మెంట్ అటెండెన్స్ నమోదు కావాలని అన్నారు. విధులకు సకాలంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని అన్నారు. ఫీల్డ్ విజిట్ వివరాలు ప్రతి కార్యాలయంలో కదలికల రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ సంబంధించి సమగ్ర రిపోర్టు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో చాలా తక్కువగా యావరేజ్ పాల ఉత్పత్తి జరుగుతుందని, దీనికి గల కారణాలను క్షేత్ర స్థాయిలో రివ్యూ చేయాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సూచించారు.మధిర ఔటర్ రింగ్ రోడ్డు, హై లెవల్ బ్రిడ్జి, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 15న సదరం డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకానికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అక్టోబర్ 14 సాయంత్రం 5.00 గంటలలోగా అభ్యర్థులు దరఖాస్తులు చేయాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక ఖ మ్మం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సద రం కార్యక్రమంలో రెండు డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ద్వారా అర్హులైన అభ్యర్థుల ఎంపిక కోసం అక్టోబర్ 15న బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఖమ్మంలో రాత పరీక్ష-కమ్-ఇంటర్వ్యూ నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కంప్యూటర్ పరిజ్ఞానం, ఇంటర్నెట్ వాడకంపై ప్రావీణ్యత, డేటా ఎంట్రీ పనిలో అనుభవం కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 14 సాయంత్రం 5.00 గంటలలోగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో తమ దరఖాస్తులు సమర్పించాలని, అక్టోబర్ 15న మధ్యాహ్నం 2.00 గంటల లోపు ప్రత్యక్షంగా హాజరు కావాలని, ఎంపికకు రాత పరీక్షకు 60 శాతం, ఇంటర్వ్యూకు 40 శాతం వెయిటేజ్ ఇచ్చి తుది అభ్యర్థులు ఎంపిక చేయబడతారని అన్నారు.ఈ నియామకాలకు సంబంధించి పూర్తి సమాచారం కోసం సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కుటుంబరావు సర్వే నెంబర్ 26లో 10 గుంటలు, సర్వే నెంబర్ 28లో 12 గుంటల భూమి వారసత్వంగా తమకు వస్తున్నదని, తన పేరు రికార్డులలో చేర్చి పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ చింతకానికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ ప్రాంతవాసులు, తమ ప్రాంతం నందు సివిల్ కాంట్రాక్ట్ కంపెనీ వారు హెవీ వెహికిల్స్ అధిక లోడుతో రాకపోకల సాగించడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారికి రాస్తూ అవసరమైన చ ర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం రోటరీ నగర్ కు చెం దిన కే. భవాని తన కూతురు వివాహానికి సంబంధించి కళ్యాణలక్ష్మీ కోసం ద రఖాస్తు చేసుకున్నామని, ఆ దరఖాస్తు పరిశీలించి మంజూరు చేయాలని కో రుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వైరా మండలం జంపాలనగర్ మేకలకుంట గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.టేకులపల్లి గ్రామానికి చెందిన ఆర్. సాకేతచారి తాను 90 శాతం వైకల్యంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ,జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్జీదారులతో మాట్లాడి వారి సమస్య ఏంటి వారు ఏ డివిజన్ నుంచి వచ్చారు అని అడిగి తెలుసుకుని ఇచ్చినటువంటి అర్జీని సంబంధిత విభాగ అధికారులకు అందజేస్తూ ఆ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని విభాగ అధికారులను ఆదేశిస్తూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే వారిని అప్లికేషన్ వచ్చిన రోజే పరిష్కారం చూపించాలని సమస్య ఏమిటో తెలుసుకోవడం కోసం ఫీల్డ్ మీదికి వెళ్లి పరిశీలించే వాటిని సాధ్యమైనంత త్వరగా ఫీల్డ్ కి వెళ్లి వెరిఫై చేసి ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.36 వ డివిజన్ రజక వీధి నుండి కుమ్మరకుంట్ల బిక్షం తండ్రి పేరుమీద ఉన్నటువంటి ఇల్లు తమ పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసుకున్నా ఆ ఇంటి నెంబర్ ని మా పేరు మీదకు మార్చాలని అర్జీ ఇవ్వగా అది పరిశీలించాలని ఆర్ ఓ ఆదేశించారు.గొల్లగూడెం నుంచి రాయల నాగమణి తమ ఇంటి నెంబర్ తప్పుగా ఉందని అర్జీ పెట్టగా అది ఏమిటో పరిశీలించాలని ఆర్ ఓ ని ఆదేశించారు.శ్రీరామ్ హిల్స్ నుంచి విజయ్ కుమార్ తమ ఇంటి పన్నులో తమ పేరు తప్పుగా వస్తుందని అర్జీ ఇవ్వగా ఆ సమస్య ఏంటో పరిశీలించి పరిష్కరించాలని ఆర్ ఓ ని ఆదేశించారు.ద్వారకా నగర్ గట్టయ్య సెంటర్ నుండి శోభారాణి తమకు నీటి కులాయి కనెక్షన్ కోసం అర్జీ పెట్టగా అక్కడ సమస్య ఏంటో పరిశీలించి ఆ సమస్యను పరిష్కరించాలని డి ఇ నీ ఆదేశించారు.58వ డివిజన్ నుండి వెంకటేశ్వర్లు అర్జీదారుడు తమ ఇంటి పక్కన ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు మొలిసాయి ప్లాట్స్ యజమానులకు చెప్పిన వినడం లేదని కంప్లైంట్ ఇవ్వగా తక్షణమే ఆ ప్రదేశాన్ని పరిశీలించి ఆ సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని శానిటరీ సూపర్వైజర్ ఆదేశించారు.

# యంగ్ ఇండియా గురుకులాలను వేగవంతంగా నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన
- జూనియర్ కళాశాల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి
- యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయ భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ సమావేశ మందిరంలో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ★ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురితమైతే వెంటనే రిజెండర్ జారీ చేయాలని అన్నారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం సంబంధించి బిల్లులు 24 గంటల లోపు క్లియర్ చేయడం జరుగుతుందని, పనులు ఎక్కడా ఆలస్యం కావడానికి వీలు లేదని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 3500 పైగా పిల్లలకు వసతి కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మిస్తుందని కలెక్టర్ తెలిపారు.యంగ్ ఇండియా గురుకులాలో నిర్మిస్తున్న ప్రాంతాలలో విద్యుత్ లోడ్ ను తట్టుకునే దిశగా సబ్ స్టేషన్ నిర్మాణ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి అవసరమైన విద్యుత్ సరఫరా పనులు తాత్కాలికంగా అందించాలని అన్నారు.రాబోయే 30 సంవత్సరాల వరకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా యంగ్ ఇండియా విద్యా సంస్థల వద్ద ఇన్ ఫ్రా అభివృద్ధి చేయాలని,భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంప్, ట్యాంకు నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలో ఇన్ డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూములను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి సంబంధించి శాఖలకు వెంటనే కేటాయించేలా ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని,ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ఆ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించార.జిల్లాలో జూనియర్ కళాశాల మరమ్మత్తుకు 2 కోట్ల 90 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని సక్రమంగా వినియోగిస్తూ అవసరమైన పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ విద్యకు సంబంధించి కళాశాలలో ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రతి అధికారి వారానికి రెండు గురుకుల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ.శ్రీనివాసా చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు,విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు దాతల చేయూత...



**కల్లూరు అక్టోబర్ 13 ప్రజాజ్యోతి:** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పెద్ద కుమారుడు సండ్ర భార్గవ్ తేజ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కల్లూరు స్థానిక శాంతి నగర్ చెందిన బి ఆర్ఎస్ నాయకులు ఖమ్మంపాటి రమేష్ శుభాకాంక్షలు తెలుపుతూ కల్లూరు పట్టణంలో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు నోట్ బుక్ సేకరణ ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం సంస్థ లక్ష్యం లక్ష్య పుస్తకాల సేకరణ కార్యక్రమానికి స్పందించి విద్యార్థులకు అందించమని 50 నోట్ బుక్స్ స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు కు అందించారు. సండ్రా భార్గవ తేజ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ రమేష్ దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు హనుమంతరావు పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధితులకు సిపిఐ పరామర్శ..





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి వరంగల్ క్రాస్ రోడ్డు లోని శ్రీరామ్ నగర్ కు చెందిన యాకయ్య, లక్ష్మీపతి ఇండ్లపై ఆదివారం అర్ధరాత్రి పిడుగులు పడ్డాయి. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిడుగుపాటుకు గురైన ఇంటి యజమానులతో మాట్లాడారు... అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు. అలాగే విద్యుత్ శాఖ ఏ ఈ జిల్లా ప్రభాకర్ రావుకు సమస్యను విన్నవించారు. ఇతర ప్రాంతాల్లో పిడుగుపాటుతో ట్రాన్స్ఫార్మర్లు ట్రిప్ ఇండ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. వాటిని మరమ్మత్తులు చేసి ప్రజలకు విద్యుత్ సరఫరాను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మి డకంటి చిన వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, 28 వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ కొనసాగింపు...

- ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఈ ఏడాది ఫిబ్రవరిలో 179కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీస్ తనిఖీలో పట్టబడిన సిద్ధిపేట, నల్లగొండ జిల్లాకు చెందిన పల్లపు రఘు 36సం,, మహమ్మద్ ఖాజా పాషా 29సం,,పై ఆగష్టు 26 న పీడీ యాక్ట్ అమలు చేసిన కూసుమంచి పోలీసులు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలుకు ఇద్దరు నిందుతులు అర్హులని పేర్కొంటూ, తెలంగాణ అడ్వైజరీ కమిటీ బోర్డు నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. 1,మందపల్లి గ్రామము, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లాకు చెందిన పల్లపు రఘు 36సం:లు (ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్ నివాసం) 2,వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా చెందిన మహమ్మద్ ఖాజా పాషా 29సం:లు, సదరు నిందుతులు 2025 ఫిబ్రవరి 24న రాత్రి చేగొమ్మ X రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89 లక్షల విలువ గల సుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తునట్లు గుర్తించి అరెస్టు రిమాండ్ తరలించారు. ఆగష్టు 26 న నిందుతులపై అమలు చేసిన పీడీ యాక్ట్ పత్రాలను కూసుమంచి ఇన్స్పెక్టర్ సంజీవ్ నెలకొండపల్లి ఎస్సై సంతోష్ అందజేసి చంచల్ గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

## మంగాపురంలో గుజ్జర్లపూడి చింటూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ..



**తల్లాడ, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ విజయ కుమార్ ఆదేశాల మేరకు తల్లాడ మండలం మంగాపురం గ్రామం పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గుజర్లపూడి చింటు నాయకత్వంలో ఓటు చోరీ కార్యక్రమం ప్రతి ఇంటి ఇంటికి తిరిగి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లతో ట్లతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ యువత, పేదలు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు


- సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఖమ్మం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం కి చెందిన ప్రవైట్ ఉద్యోగి కి టెలిగ్రామ్ ద్వారా పరిచయం అయి ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి టెలీ గ్రామ్, వాట్సప్ ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను " 5" లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన రవీంద్ర లక్ష్మణ్ రావు జారస్, వయస్సు 40 సం. అతనిని గుర్తించి మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ,కేశర్సింగ్ పుర , కోకాన్వాడీ ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి.ఎస్పీ,సిహెచ్ .ఆర్.వి. ఫణిందర్ ని అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు ఎస్.కె . యాసీన్ ,కె. నరేశ్, ఎస్సైలు కృష్ణ ,విజయకుమార్,కానిస్టేబుల్స్ రాజేందర్ ,సంతోష్, మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. సునీల్ దత్, ఐపీఎస్ ఐపీఎస్ గారు అభినందించారు.

**వాడుక భాషలో టీబీ గా పిలిచే క్షయ వ్యాధి (ట్యుబర్ కులోసిస్) వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్ కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు,మూత్రపిండాలు, వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే టీబీ వ్యాప్తికి మూలం.2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచంలోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్ధం చేసుకోవచ్చు. ఈ టీబీ వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్ లోనే ఎక్కువ.**

ఖమ్మం వైద్య విభాగం, ప్రజాజ్యోతి




వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది.ఈ వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి.క్షయ వ్యాధి ఎవరిలో ఎక్కువగా వస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు మరియు వృద్ధులకు టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.మధుమేహం, కిడ్నీ వ్యాధులు మరియు హెచ్ఐవి తో బాధపడుతున్న వారిలో టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది.పోషకాహారలోపం,సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది.ఆర్థరైటిస్,సోరియాసిస్ వ్యాధిగ్రస్తుల్లోనూ టీబీ వ్యాధి సోకుతుంది.

బిందువుల ద్వారా టీబీ వ్యాధి వేరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది కాబట్టి మాస్క్ ను ధరించవలెను.ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువ వెలుతురున్న గదుల్లో జీవించాలి.ఎందుకంటే టీబీ సూక్ష్మజీవి అనేది మూసి ఉన్న గదుల్లో మరింత సులభంగా వ్యాప్తి చెందుతుంది.ఈ వ్యాధి సోకిన మొదటి కొన్ని వారాల్లోనే వేగంగా విస్తరిస్తుంది కావున, ఆ సమయంలో రోగితో ఇతర వ్యక్తులు కలిసి ఉండడం లేదా నిద్రించడం వంటివి చేయకూడదు.టీబీ వ్యాప్తి చెందకుండా సంక్రమణ నియంత్రణ నిపుణులను సంప్రదించాలి.

### క్షయ వ్యాధి సోకడం ద్వారా వచ్చే సమస్యలు

,నర్సింగ్ హోమ్ లలో నివసించే లేదా పనిచేసే వ్యక్తులు సరైన వెలుతురు లేని కారణంగా కూడా ఈ వ్యాధికి గురవుతారు.

### క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా చేస్తారు.

**చర్మ పరీక్ష:** చర్మ పరీక్షను మాంటౌక్స్ ట్యూబర్ క్యులిన్ చర్మ పరీక్ష (పీపీడి టెస్ట్) అని పిలుస్తారు.ఛాతీ ఎక్స్-రే మీ పీపీడి పరీక్ష పాజిటివ్ అని డాక్టర్ తెలుసుకుంటే అతను ఛాతీ ఎక్స్-రే చేయమని మీకు సిఫార్సు చేయవచ్చు,కఫం పరీక్ష టీబీ బాక్టీరియా కోసం పరిశీలించడానికి మీ ఊపిరితిత్తుల లోతు నుంచి కఫాన్ని సేకరించి పలు పరీక్షలు చేసి ఈ వ్యాధి సోకిందా లేదా అని

# క్షయ (టీబీ) వ్యాధికి గల కారణాలు, లక్షణాలు, చికిత్సలు మరియు నివారణ చర్యలు




డాక్టర్ వరికూటి సుబ్బారావు
ఛాతి వైద్య నిపుణులు

- క్షయ వ్యాధి పరిచయం
- క్షయ వ్యాధికి గల కారణాలు
- క్షయ వ్యాధి లక్షణాలు, సంకేతాలు
- క్షయ వ్యాధి ఎవరిలో ఎక్కువగా వస్తుంది
- క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- క్షయ వ్యాధి సోకడం ద్వారా వచ్చే సమస్యలు
- క్షయ వ్యాధి వ్యాప్తికి గల ప్రమాద కారకాలు
- క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా చేస్తారు

క్షయ వ్యాధికి గల కారణాలు భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి.ఇది మైకో బ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మజీవి (బ్యాక్టీరియా) ద్వారా సంభవించే అంటువ్యాధి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది.ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి (యాక్టివ్ టీబీ) నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.

### క్షయ వ్యాధి లక్షణాలు మరియు సంకేతాలు

క్షయ వ్యాధి శరీరంలోని ఏ భాగంలోనైనా రావచ్చు. ఈ వ్యాధిగ్రస్తుల్లో ఈ కింది లక్షణాలు అగుపిస్తాయి.క్షయ




వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం, కఫంలో రక్తం

### క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

దగ్గేటప్పుడు,తుమ్మేటప్పుడు గాలి

ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు సాధారణంగా వెన్నునొప్పి,దృఢత్వం లోపించడం వంటి సమస్యలు వస్తాయి.క్షయ వ్యాధి వల్ల వచ్చే ఆర్థరైటిస్ సాధారణంగా తుంటి, మోకాళ్ల నొప్పులను ప్రభావితం చేస్తుంది.ఈ వ్యాధిగ్రస్తుల్లో మెదడును కప్పి ఉంచే పొరలు వాపుకు మెనింజైటిస్ గురి కావడంతో శాశ్వతమైన మరియు అడపాదడపా తల నొప్పి, అనేక మానసిక మార్పులకు గురవుతారు.

### క్షయ వ్యాధి వ్యాప్తికి గల ప్రమాద కారకాలు

టీబీ వ్యాధి రోగి శరీరాన్ని మరింతగా హాని చేస్తుంది.అంతేకాక, ఈ వ్యాధి నిర్మూలనలో బాగంగా వాడే మందులు పేషంట్ లో రోగనిరోధక వ్యవస్థను మరింత బలహీనపరుస్తాయి.పొగాకు అతిగా వాడటం వల్ల టీబీ వ్యాధి బారినపడటమే కాకుండా వారు చనిపోయే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. జైళ్లు, నిరాశ్రయులైన ఆశ్రయాలు,మానసిక ఆసుపత్రులు

నిర్ధారణ చేయవచ్చు.పైన ఉన్న అనేక రకాల పరీక్షలను చేసిన అనంతరం వైద్యులు ఆ వ్యక్తికి ఉన్న టీబీ రకం ఆధారంగా యాంటీబయాటిక్స్ ఐసోనియాజిడ్,రిఫాంపిన్,ఇతాంబుటోల్, పిరజినామైడ్ మందులు వాడమని సూచిస్తారు. ఈ వ్యాధికి గురైన సగటు వ్యక్తి అతనిలో ఉన్న వ్యాధి దశను బట్టి ఆ వ్యాధికి మందులు వాడాల్సి ఉంటుంది. టీబీ బారినపడిన వారు కనీసం 6-9 నెలల వరకు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా టీబీ మందులను తీసుకుంటూ ఉండాలి. ఈ వ్యాధి పూర్తిగా నయం కావాలంటే డాక్టర్ పర్యవేక్షణలో ఉంటూ తగు జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం. క్షయ వ్యాధి ప్రాణాత్మకం కాదు మందులు వాడితే నయమవుతుంది. రెండవ భాగంలో ఉంటుంది.

